మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలలో స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076



# మనం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి - మంచిర్యాల - కొమురంభీమ్

బుధవారం | 13 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 7


## అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి గంగుల



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 12 (మనం న్యూస్)ః నగరంలోని 34వ డివిజన్ ముకరంపుర షాలీమార్ ఫంక్షన్ హాల్ సమీపంలో చేపట్టనున్న ఎస్‌డబ్ల్యుజి పైపులైన్, సిసి రోడ్ల నిర్మాణ పనులను రాష్ట్ర పౌరసరఫరాలు, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు, స్థానిక కార్పొరేటర్ షఖీరా అంజుమ్‌లతో కలిసి మంగళవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం 50 వ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ బైపాస్ రోడ్డు హనుమాన్ నగర్ ప్రాంతంలో ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద స్వాగత తోరణ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్రంలో పేదలకు

# వైద్య విద్య అందని ద్రాక్ష

**మంత్రి గంగుల కమలాకర్**

**మెడికల్ కళాశాల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి**

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 12 (మనం న్యూస్)ః ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థిక స్తోమత లేని వారికి వైద్య విద్య అందని ద్రాక్షలా ఉండేదని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాల ఏర్పాటు చేసుకోవడం జరిగిందని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఈ నెల 15న వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రారంభించ నున్న తరుణంలో జిల్లాలోని కొత్తపల్లి లోని మెడికల్ కళాశాల వద్ద ఏర్పాట్లను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో పేదలకు వైద్య విద్య అందని ద్రాక్షల ఉండేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుపేదలకు కూడా వైద్య విద్యను అందించాలనే తపనతో తెలంగాణలో ప్రతి



# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

## అదనపు కలెక్టర్ దీపక్ తివారి

కొమురంభీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్)ః 2వ ఓటర్ జాబితా సంక్లిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన ఓటరు జాబితా సవరణలో స్వచ్ఛంద సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు భాగస్వామ్యులై స్పష్టమైన జాబితా రూపొందించడంలో తమ వంతు బాధ్యత నిర్వహించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎస్ ఎస్ ఆర్ 2023లో భాగంగా ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టి తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించడంపై ఆర్డీవోలు రాజేశ్వర్, సురేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ తో కలిసి జిల్లా సమాఖ్య సభ్యులు, మండల మహిళా సమాఖ్య సభ్యులు, ఐకెపి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా సంక్లిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగుతున్న నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణలపై స్వచ్ఛంద సంఘాల బృందాలు, మహిళ సమాఖ్య సంఘాల సభ్యులు తమ పరిధిలో ఇంటింటికి తిరిగి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరు జాబితాలు వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పిం చాలని, మహిళా ఓటర్ల సంఖ్య పెంచేందుకు సహకరించాలని తెలిపారు. జిల్లాలోని




ఆదివాసి గ్రామాలు, పివిటిజి, దివ్యాంగులలో అర్హులైన వారం దరినీ ఓటరు జాబితాలో చేర్చే విధంగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని, జనాభా నిష్పత్తి ప్రకారం ఓటర్ల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు. స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో బూత్ స్థాయి అధికారులకు సహకరించాలని తెలిపారు. ఈ సమీక్షలో తహసిల్దార్ రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బద్ది పోచమ్మ ఆలయానికి భక్తుల తాకిడి



వేములవాడ, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): వేములవాడ శ్రీ బద్ది పోచమ్మ తల్లి ఆలయానికి మంగళవారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు శ్రీ బద్ది పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీ. రాజన్నను దర్శించుకున్న అనంతరం పోచమ్మ తల్లి ఆలయానికి భక్తులు బారులు తీరారు. వందల సంఖ్యలో మహిళలు బోనాన్ని అలంకరించి నెత్తిపై పెట్టుకుని డప్పుచప్పుల్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. క్యూలైన్లలో వేచియుండి, అనంతరం పోచమ్మకు బోనం, ఒడిబియ్యం, కల్లుసాగ, సారెను సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షణ చేపట్టారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ



ముత్తారం,సెప్టెంబర్ 12 మనం న్యూస్ : ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఈసంపల్లి మధు నక్క 70 మహిళ అనారోగ్యంతో మృతి చెందగా అదే విధంగా కేశనపల్లిలో మంథని ప్రశాంత్ హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని నివాళులు అర్పించారు. వారి వెంట ఎంపిపి జక్కుల ముత్తయ్య, మాజీ ఎంపిపి రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, ఎఎసిఎస్ వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ రాజిరెడ్డి,మద్దెల దివాకర్,మండల మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప,గట్టు రమేష్,తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి రాష్ట్రంలో పేదలకు

# వైద్య విద్య అందని ద్రాక్ష

మొదటి పేజీ తరువాయి..

జిల్లాకు మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ 15న జరగనున్న ప్రారంబోత్సవ కార్యక్రమం కొరకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల విద్యార్థులతో రేకుర్తి నుండి కళాశాల వరకు ర్యాలీని నిర్వహించనున్నామని, కార్యక్రమాన్ని జిల్లా ప్రజలందరు కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావానికి పూర్వం కేవలం 5 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉండడంతో ఉమ్మడి రాష్ట్రంలో డాక్టర్ విద్యను చదవాలంటే ఆర్థిక స్థోమత కలిగిన వారికి, విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి మాత్రమే సాధ్యపడేదని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి మన రాష్ట్రంలో వైద్యవిద్యను అభ్యసించాలనుకునే ప్రతి పేద విద్యార్థి బాసటగా నిలిచి రాష్ట్రంలో 33 జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారన్నారు. ఈ కళాశాలల ఏర్పాటు ద్వారా కేవలం రూ. 60వేలతో వైద్య విద్యను అభ్యసించే అవకాశాన్ని కల్పించిందని తెలిపారు. ఈ మెడికల్ కళాశాలలో 100 సీట్లకు గాను ఇప్పటికే 88 విద్యార్థులు అడ్మిషన్ తీసుకున్నారని, అందులో జిల్లాకు చెందిన వారు 10మంది ఉన్నారన్నారు. ఈనెల 15న మెడికల్ కళాశాలలను వర్చువల్ విధానం ద్వారా మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయనున్నామని, దానికి తగ్గట్టుగా ఏర్పాట్లను కూడా చేసుకోవడం జరుగుతుందని, ప్రపంచానికి అన్నం పెట్టె స్థాయికి తెలంగాణ చేరుకుందని, రాబోయో కాలంలో ప్రపంచానికి వైద్యం అందించే స్థాయికి తెలంగాణ చేరుకుంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి. గోపి, సిపి సుబ్బారాయుడు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్పర్సన్ రుద్రరాజు, కరీంనగర్ ఆర్డిఓ కె. మహేశ్వర్, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, డిసిహెచ్ కృష్ణప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఒకేదఫాలో ఏరియర్స్ అందిస్తోన్న ఘనత టిజిబికెఎస్‌దే

## టిజిబికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు సంపత్

మందమర్రి, సెప్టెంబర్ 12 (మనం న్యూస్)ః సింగరేణి కార్మికులకు ఒకేసారి ఏరియర్స్ అందిస్తోన్న ఘనత టిజిబికెఎస్‌దేనని సంఘం ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ తెలిపారు. మంగళవారం టీబీజీకేఎస్ ఫిట్ కార్యదర్శి రావు కొండల్ రావు అధ్యక్షతన మందమర్రి ఏరియాలోని వర్క్ షాప్ లో నిర్వహించిన సమావేశానికి వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, రీజినల్ కార్యదర్శి రాజశేఖర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులు ఎంతగానో ఎదురు చూస్తున్న 11వ వేజ్ బోర్డుకు సంబంధించిన 23 నెలల ఏరియర్స్ ఈ నెల 21వ తేదీన ఒకే దఫాలో ఇవ్వడానికి యజమా న్యాన్ని ఒప్పించి ఇప్పిస్తున్న ఘనత కేవలం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘందేనన్నారు. గొప్పలు చెప్పుకుంటున్న జాతీయ సంఘాలు అబద్ధపు ప్రచారాలు చేస్తూ రెండు దఫాలు గా ఇస్తారని, కార్మికులను అయోమయానికి గురి చేస్తూ మోసపూరిత ధర్నాలు, మెమోరాండాలు ఇచ్చారని తెలిపారు. గత గేట్ మీటింగ్ లో చెప్పిన విధంగా ఒకేసారి ఇప్పించుటకు కృషి చేస్తామని చెప్పి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, అధ్యక్షులు వెంకట్రావు, మిరియాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లన్న లు కలిసి యాజమాన్యాన్ని ఒప్పించి ఒకేదఫాగా ఇప్పిస్తున్న సంఘం టీబీజీకేస్ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏరియా నాయకులు పెంద్రి రాజిరెడ్డి, తోట రాజిరెడ్డి, ఇప్ప సమ్మయ్య, బిల్లా మాధవరెడ్డి, ముత్యాల ఈశ్వర్, అచ్చ గురువయ్య, మరియు సేఫ్టీ కమిటీ వర్క్ మెన్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ ,ఎగ్గేటి రాజేశ్వర్ రావు, ఈద పోచయ్య,బబ్బెర మల్లేష్, చక్రపాణి, ప్రభాకర్, రియాజ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# గృహిణి యొక్క గొప్పతనాన్ని వివరించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి

## మండలాన్ని టెంపుల్‌సిటీగా మారుస్తా

## మార్పుకోసం ఒక అవకాశం ఇవ్వండి

## ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి

ఇల్లందకుంట మనం న్యూస్: మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ గృహిణి యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, ఆరోగ్య మహిళ లాంటి గొప్ప పథకాన్ని ప్రారంభించడం సంతోషకరమని ముఖ్యమంత్రి కెసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. డయాగ్నస్టిక్ సెంటర్ లలో ప్రతి మంగళవారం మహిళలకు ఉచితంగా పరీక్షలు చేస్తారని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఆరోగ్యకేంద్రం వర్షాకాలంలో నీటితో నిండిపోతుందని, నూతన భవనాన్ని నిర్మించడానికి కృషిచేస్తానని, మాటల మనిషిని కాదు చేసిచూపిస్తానని స్పష్టం చేశారు. ప్రతి మహిళ ఒక శక్తిగా తయారుకావాలని ఆరోగ్యంగా ఉంటేనే అలా తయారువుతారని అన్నారు. మహిళల యొక్క కష్టాన్ని స్వయంగా అనుభవించాలని, ఇల్లాలు



ఒకరోజు ఇంటి వద్ద లేకుంటే ఎంత కష్టం ఉంటుందో చూశానని అన్నారు. ప్రతి మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మండలాన్ని టెంపుల్‌సిటీగా డిక్లేర్ చేస్తా..మినీ యాదరిగుట్ట టెంపుల్‌గా నిర్మాణం చేస్తా, 20నుంచి 25 కోట్లతో ఆలయ అభివృద్ధి చేస్తానని, టూరిస్ట్ స్పాట్‌గా రిజర్వాయర్ తీర్చిదిద్దాను,మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు ఎమ్మార్వో ,ఎంపిడిఓ,పోలీస్‌స్టేషన్ నూతన భవనాలను నిర్మిస్తానని, గౌడ్స్ కోసం రిసార్ట్ ఏర్పాటు చేస్తానని ,కొత్త సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడుతామని ఒక్క అవకాశం ఇవ్వండి మార్పుకోసం ఆలోచన చేయండి..అభివృద్ధి అంటే ఎంటో చూపిస్తా అని అన్నారు. మూడోసారి ముఖ్యమంత్రి కెసీఆర్ అవుతాడు అని అన్నారు. ప్రతిపక్షాలు సైతం కెసీఆర్ అభివృద్ధిని ఎవరు చేయలేదని అంగీకరించారని అన్నారు. ఏ రాష్ట్రంలో సైతం కెసీఆర్ చేసినట్లు అభివృద్ధి చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్ ,సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ దంసాని విజయకుమార్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొంరెల్లి,వివిధ గ్రామాల సర్పంచులు దిలీప్‌రెడ్డి, రాజు, మొగిలి, తిరుపతిరెడ్డి, సదానందం, నాగయ్య, మహేందర్, రాంమల్లయ్య, ఎంపీటీసీలు సంజీవరెడ్డి, ఐలయ్య, ఓదెలు, చిన్నరాయుడు, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ చందు, మెడికల్ ఆఫీసర్ తులసీదాస్, డాక్టర్ ఖుద్దుసియా, హెల్త్ ఎడ్యుకేటర్‌లు పంజాల ప్రతాప్, మోహన్‌రెడ్డి, సిహెచ్‌ఓ శ్యామల, హెల్త్ అసిస్టెంట్లు వోల్లాల దామోదర్, రవీందర్, అజీజ్, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్‌టీ లు సంజీవ్, ఈశ్వరమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు, సీనియర్ బిఆర్‌ఎస్ నాయకులు ,యువనాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రక్షణ సూత్రాలు పాటించాలి

### డిజిఎంఎస్ భూషణ్ ప్రసాద్ సింగ్

మందమర్రి, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): భూగర్భ గనుల శాఖలోని ప్రతి ఉద్యోగి రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తి సాధించాలని హైదరాబాద్ సౌత్ సెంట్రల్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ భూషణ్ ప్రసాద్ సింగ్ సూచించారు. మంగళవారం మందమర్రి ఏరియాలోని ఎల్లందు క్లబ్ లో 22వ ఏరియా లెవెల్ త్రైపాక్షిక సేఫ్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, కార్మిక సంఘాల నాయకులు రక్షణ ప్రతిజ్ఞ చేశారు. గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగులు, అధికారుల ఆత్మకు శాంతి చేకూరాల ని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం భూషణ్‌ప్రసాద్‌సింగ్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి రక్షణ సూత్రాలు తెలియాలని, వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణతో పనిచేయించాలని సూచించారు. మందమర్రి ఏరియాలో ప్రమా దాలు జీరో పర్సంటేజ్ సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఉపరితల, భూగర్భ గనుల్లో ప్రమాదాలు జరగకుండా నివారించడానికి కావాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నిష్ణాతులైన ఉద్యోగులకు సునిశితమైన ప్రదేశాల్లో పనికి నియమించాలని సూచించారు. అనంతరం సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణిలో రక్షణ కొరకు యాజమాన్యం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఉద్యోగులు, అధికారులు కలిసికట్టుగా రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తిని సాధించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం సేఫ్టీ జనరల్ మేనేజర్ సుభాని మాట్లా డుతూ సింగరేణి వ్యాప్తంగా రక్షణపై ఉద్యోగులు, అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రక్షణ పై సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ను ప్రతి గనిలో పనిచేస్తున్న ఉద్యోగులకు తెలియ జేయడం జరుగుతుందన్నారు. వివిధ యూనియన్ల నాయకులు మాట్లాడుతూ గనుల్లో రక్షణ ఏర్పాట్లపై తీసుకుంటున్న




చర్యలపై డీజీఎంఎస్ అధికారులకు వివరించారు. రక్షణ చర్యల్లో భాగంగా అధునాతన యంత్రాలు, నూతన సాంకేతిక తను వినియోగించుకోవాలని సూచించారు. కార్మిక సంఘాల నాయకుల సూచనలపై అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బెహరా డిఎంఎస్ ఎలక్ట్రికల్ బానోత్ వెంకన్న, డిడిఎంఎస్ రక్షణ ఎం.అరుముగం, డిఎంఎస్ మెకానికల్ జార్జ్ జాన్, ఆక్యుపేషనల్ హెల్త్ ఇన్స్‌పెక్టర్ రాజీవ్ ఓం ప్రకాష్‌వర్మ, డిడిఎంఎస్ ఎలక్ట్రికల్ ఎన్.నాగేశ్వరరావు, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ మనోహర్, బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రవి ప్రసాద్, బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జిఎం కేహెచ్ఎన్ గుప్తా, ఎస్ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఎస్ఓ రవీందర్, సీఎంఓఏఐ అధికారులు, గనుల మేనేజర్లు, వర్క్ ఇన్స్‌పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు యుక్త హాస్పిటల్స్‌లో వైద్య సౌకర్యం కల్పించాలి

మంచిర్యాల, సెప్టెంబర్ 12 (మనం న్యూస్ ): సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్డ్ మెడి కేర్ స్కీం ద్వారా వైద్య సౌకర్యం కల్పించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరారు. మంగళవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బోడుప్పల్ లోని యుక్త హాస్పిటల్స్ సీఈఓ శ్రీవల్లి కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ ఉపాధ్యక్షుడు ఆళ వందార్ వేణుమాధవ్ మాట్లాడుతూ బోడుప్పల్,మేడిపల్లి, ఫిర్జాది గూడ చంగిచర్ల పరిసర ప్రాంతాల్లో ఉన్న కాలనీలలో దాదాపు 500 మంది సింగరేణి విశ్రాంత ఉద్యోగులు వారి పదవి విరమణ పొంది పై ప్రాంతాల్లో వారి కుటుంబ సభ్యులతో జీవిసున్నారని, సింగరేణి యాజమాన్యం అందించిన సీపీఆర్ ఎం.ఎస్ మెడికల్ కార్డ్ ఉపయోగించుకోవాలంటే దగ్గర లో ఎంప్యానల్ హాస్పిటల్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు . కావున యుక్త హాస్పిటల్ నందు సిపిఆర్ ఎం ఎస్ మెడికల్ కార్డ్ ద్వారా వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యంను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బి.బీరయ్య , గీస కనకయ్య, రామ రాజు, సూర్యనారాయణ, చక్రపాణి, లక్ష్మయ్య, ప్రభాకర్, నరేందర్ రెడ్డి, నర్సింగ్ రావు తదితరులుపాల్గొన్నారు.

# పంచాయితీరాజ్ కార్యాలయాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్ పర్సన్

సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): జిలా కేంద్రంలో ఏర్పాటు చేసిన పంచాయితి రాజ్ ఇంజనీర్ శాఖ నూతన విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే అగ్రగామిగా నిలపడం కోసం పారదర్శకమైన సుపరిపాలన తెలంగాణ ప్రజలకు అందించే దిశగా కెసిఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పని చేస్తేనే జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మంత్రి కెటిఆర్ మార్గదర్శనంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు. భూమి చుట్టూ అల్లుకున్న సమస్యల కు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ధరణిని తెచ్చిందన్నారు. ధరణితో భూ లావాదేవీలు సులభంగా, వేగంగా చేయడంతో పాటు పారదర్శక , ట్యాంపరింగ్ కు అవకాశం లేని రికార్డుల నిర్వహణ ఉంటుందన్నారు. తొమ్మిది మండలాలను 13 మండలాలుగా పునర్వ్యవస్థీకరణ చేసుకోవడంతోపాటు కొత్తగా వేములవాడను కూడా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు అనేక విధాలుగా మేలు జరిగిందని అరుణ తెలిపారు. అలాగే వ్యవసాయ, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖలు కూడా చేపట్టిన సంస్కరణల వల్ల మంచి స్పందన లభించిందన్నారు. కొత్త పంచాయతీరాజ్ చట్టం ద్వారా విధులు బాధ్యతలతో పాటు జవాబుతారీ తనం కూడా పెరిగిందని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన 56 గ్రామపంచాయతీల వల్ల ప్రజాప్రతినిధుల సంఖ్య పెరగడంతో పాటు ఆ మేరకు సేవలు పెరిగాయన్నారు.



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కలెక్టర్‌ను కలిసే పరిస్థితి చాలా చాలా తక్కువ కలిగేదని 56 మండలాలున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మండలాలకు, గ్రామాలకు కలెక్టర్ రావాలంటే మూడు, నాలుగు నెలలు పట్టేదని, ఇప్పుడు చిన్న జిల్లా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్‌ను నేరుగా కలిసి సమస్యను పరిష్కరించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, ఎంపిపిలు చంద్రయ్య గౌడ్, మానస రాజు, జడ్పీ సీఈఓ గౌతం రెడ్డి, సెస్ డైరెక్టర్ నారాయణ రావు, జిల్లా పంచాయితి రాజ్ ఇంజనీర్ అధికారి సూర్య ప్రకాష్, డిప్యూటీ ఇఇ మునిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ గూటికి చేరిన కమలనాథులు



కొత్తపల్లి, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఇరుకుల్ల, ముగ్ధుంపూర్ గ్రామాలకు చెందిన పలువురు బిజెపి నాయకులు మంగళవారం మంత్రి గంగుల కమలా కర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి నివాసంలో జరిగిన కార్యక్రమంలో గంగుల వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తిప్పర్తి లక్షమయ్య, ఫ్యాక్స్ చైర్మన్ శ్యాం సుందర్ రెడ్డి, నాయకులు జువ్వాడి రాజేశ్వరరావు , మారుతీ రావు, ఎండి.సర్వర్, దుర్శేడ్ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో బద్ధం ఎల్లారెడ్డికి ఘన నివాళ్లు

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 12 ( మనం న్యూస్): తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మంగళవారం ఇల్లంతకుంట మండలం గాలిపల్లిలోని బద్దం ఎల్లారెడ్డి స్థూపానికి సిపిఎం నాయకులు జిల్లా కార్యదర్శి ముశం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు గన్నారం నరసయ్య, జిల్లా నాయకులు ఎలిగేటి రాజశేఖర్, బైండ్ల రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మందా అనిల్, జిల్లా నాయకులు సాయి ఆదిత్య, రాకేష్, రవిలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముశం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించి బడుగు బలహీన వర్గాల పక్షాన భూమి కొరకు భుక్తి కొరకు తెలంగాణ విముక్తి కొరకు నిజాం నిరంకుశ పాలనలో రజాకార్ల దొరల భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన మహానాయకులు బద్దం ఎల్లారెడ్డి అన్నారు. బాంచన్ కాల్మొక్తా అంటూ అమాయకంగా బతికిన ప్రజల చేత బరిసెలు పట్టించి దొరలను, రజాకాలను తరిమి కొట్టించిన ధీరుడని కొనియాడారు. ఎల్లారెడ్డి చేసిన పోరాట ఫలితంగానే ఈరోజు ప్రజలు ఆత్మగౌరవంతో బతుకుతున్నారన్నారు. తెలంగాణలో నైజాం ప్రభుత్వం నుంచి విముక్తి కలిగించి, భారతదేశంలో విలీనం కావడానికి కారణమైన చారిత్రాత్మక తెలంగాణ రైతాంగ సాయుధ



పోరాటానికి బిజెపి, బిఆర్ఎస్‌లకు ఎలాంటి సంబంధం లేదన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తూ హిందూ, ముస్లిం పోరాటంగా మార్చి మతం పేరుతో రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని ఆరోపించారు. ఇలాంటి కుటిల రాజకీయాలను ప్రజలు వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య మాట్లాడుతూ బద్దం ఎల్లారెడ్డి స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగుతూ, ఆయన ఆశయాలను కొనసాగించాలనిన్నారు. నిజాంల హయాంలో దొరలు ఏ విధంగా ప్రజలను అణిచివేయాలని చూశారో, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి హక్కులు లేకుండా అణిచివేయాలని చూస్తోందన్నారు.

బిఆర్ఎస్ పాలనలో పేదలు కూడు, గూడు కొరకు రోడ్లెక్కే దుస్థితి దాపురించిందన్నారు. పేదలకు స్థలాలకు ఇవ్వకుండా ప్రభుత్వ స్థలాలను మొత్తం కెసిఆర్ ప్రభుత్వం అమ్ముకుంటోందన్నారు. భూమి కొరకు జరిగిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో పేదలు ఇళ్ల స్థలాలు, కనీస వేతనాలు, పర్మినెంట్ ఉద్యోగాల కొరకు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం బద్దం ఎల్లారెడ్డి కాంస్య విగ్రహాన్ని సిరిసిల్ల బివై నగర్ లో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వైద్య కళాశాల ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి

### కలెక్టర్ హేమంత్ సహదేవరావు



కొమురంభీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని అంకుసాపూర్‌లో నిర్మిస్తున్న వైద్య కళాశాల భవనాన్ని ప్రారంభించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంచి మరింత వేగంగా వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలల ఏర్పాటు చేస్తోందని చెప్పారు. మంగళవారం ఆసిఫాబాద్ శాసన సభ్యులు ఆత్రం సక్కు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగార్జున చారి తో కలిసి వైద్య కళాశాల భవనం, ప్రయోగశాలలు, సిబ్బంది గదులు, తరగతి గదులు, వివిధ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానం ద్వారా వైద్య కళాశాలలు ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లాలోని వైద్య కళాశాలను అన్ని ఏర్పాట్లతో సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జడ్పీటిసి సభ్యులు అరిగెల నాగేశ్వరరావు, ఎంపిపి మల్లికార్జున్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యాదవ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణ యాదవ యువజన సంఘం నూతన కమిటీ ని జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిర్యాల భాస్కర్ యాదవ్, రాష్ట్ర నాయకులు బండ నరసయ్య యాదవ్, జిల్లా గౌరవ అధ్యక్షులు జేగాని మల్లేశం యాదవ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ యాదవ యువజన సంఘం అధ్యక్షులుగా సలంద్రి వేణుగోపాల్ యాదవ్, గౌరవాధ్యక్షులుగా బోనాల రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గుగ్గిల సాయికిరణ్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా పవన్ కళ్యాణ్, నవీన్, కార్యవర్గ సభ్యులుగా అజయ్, నాగరాజు, సాయికిరణ్, కొమురయ్య, శ్రీధర్, ప్రశాంత్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు బొబ్బల మల్లేష్ యాదవ్, ఎలుక వెంకన్న యాదవ్, మాజీ యూత్ అధ్యక్షుడు అలవాల శ్రీనివాస్ యాదవ్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు డిఎస్పీ నాగేంద్ర చారి చేయూత




వేములవాడ టౌన్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): ప్రమాదం బారిన పడిన బాధితులకు చేయూత అందించి మానవత్వాన్ని చాటుకున్నారు వేములవాడ డిఎస్పి నాగేంద్ర చారి. వేములవాడ పట్టణంలో సోమవారం రాత్రి ఒంటిగంట ప్రాంతంలో పెద్దూరుకు వెళ్తున్న ఆటో బోల్తా పడింది. పెట్రోలింగ్ లో భాగంగా అటు వైపు వెళ్తున్న డీఎస్పి నాగేంద్ర చారి సంఘటన స్థలం వద్దకు వెళ్లి పరిశీలించారు. అనంతరం ప్రమాదంలో గాయపడ్డ బాధితులను పోలీసు వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఆపదలో అండగా నిలిచిన డిఎస్పి నాగేంద్ర చారికి బాధితులు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయ అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ దాసరి వేణు



కొమురంభీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): ఈనెల 15న జిల్లాలో నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షను పకడ్బందీగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిర్వహణపై ఆర్ డి ఓ సురేష్, జిల్లా విద్యాధికారి అశోక్ లతో కలిసి చీఫ్ సూపరింటెండెంట్, అధికారులు, రూట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ అర్హత పరీక్షకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, ఏర్పాట్లను ముందు రోజే పరిశీలించాలని తెలిపారు. పరీక్ష కేంద్రం లోనికి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని, ప్రతి పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, దివ్యాంగ అభ్యర్థుల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాల తరలింపును ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పూర్తిస్థాయి బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్ ఏర్పాట్లతో పాటు వైద్య సిబ్బందిని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, ప్రతి గదికి 24 మంది అభ్యర్థులు ఉండేలా కార్యచరణ రూపొందించాలని, జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ పట్టణాలలో పేపర్ 1 కొరకు 21 పరీక్ష కేంద్రాలు, పేపర్ 2 కొరకు 10 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిర్వహణను అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.

## శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### భారీగా తరలివచ్చిన భక్తులు



చిగురుమామిడి, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): కోరిన కోరికలు తీరుస్తూ, కొంగుబంగారంగా వెలుగొందుతున్న శ్రీ స్వయంభూ పాం బండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో శ్రావణ మాసం చివరి మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉమేష్ స్వామి ఆధ్వర్యంలో అర్చకులు శ్రీహనుమత్ మన్యసూక్త పూజా హోమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## దీపకళ సేవలు మరువలేనివి

### ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజా




లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్ ): ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి, బదిలీ పై వెళ్తోన్న దీపకళ సేవలు మరువలేనివని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా అన్నారు. మంగళవారం పట్టణంలోని కళాశాలలో బదిలీ పై వెళుతున్న దీపకళ కు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జూనియర్ అసిస్టెంట్ గా కళాశాల నిర్వహణలో ఎంతో ప్రభావవంతంగా, ఖచ్చితత్వంతో సేవలందించారన్నారు. కళాశాల కు న్యాక్ గుర్తింపు వచ్చే క్రమంలో కష్టపడి పని చేసిన వారిలో జూనియర్ అసిస్టెంట్ దీపకళ ముఖ్యమైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. అనుభవం,అంకితం భావం కలిగిన దీపకళ అందరికీ ఆదర్శమని కొనియాడారు. ఉద్యోగికి బదిలీ సహజమే అయినప్పటికీ పని విషయంలో తాము ఇతరులకు ఆదర్శంగా నిలవడం ఎంతో ముఖ్యమైనదన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగయ్య మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చి కళాశాల ఉన్నతిలో పాలుపంచుకున్న జూనియర్ అసిస్టెంట్ దీపకళ అందరికీ మార్గదర్శకంగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది దీపకళతో గల అనుభవాలను, అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం శాలువా, పూలమాలలతో దీప కళ - ప్రవీణ్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తూ ఉత్వర్వులు

మానకొండూర్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): మానకొండూరు మండలంలో విధులు నిర్వహిస్తోన్న ఎనిమిది మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజ్ చేసూ ఉత్వర్వులు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉత్తర్వుల కాపీలను పంపిణీ చేశారు. పవన్ కుమార్ (లలితాపూర్), రాకేష్ (లక్ష్మీపూర్), ప్రేమ్‌కుమార్ (జగ్గయ్యపల్లి), దీపక్ గౌడ్ (మద్దికుంట), అమృతవర్షిణి (పచ్చునూర్), స్వప్న (పెద్దూరుపల్లి), శాశ్వత (దేవంపల్లి), ప్రసన్న (శంషాబాద్)లకు ఉద్యోగాల్లో రెగ్యులరైజ్ చేస్తూ ఉత్వర్వులు అందించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కరీంనగర్ జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షులు, మానకొండూరు ఎంపిడివో దివ్యదర్శనరావు, ఎంపిఓ రాజేశ్వర్ రావు ధన్యవాదాలు తెలుపుతూ, సంబంధిత పంచాయతీ కార్యదర్శులను అభినందించారు. ప్రభుత్వం చేపడుతున్న పల్లె ప్రగతి,గ్రామాల అభివృద్ధి పనులలో మరింత చురుగ్గా పాల్గొని మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.



## చంద్రబాబు రిమాండ్‌ను నిరసిస్తూ

# టిడిపి ఆందోళన

### జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్)ః తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడాన్ని నిరసిస్తూ టిడిపి పార్లమెంటు నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఆవునూరి దయాకర్ రావు, మచ్చ ఆంజనేయులు ఆధ్వర్యంలో తంగళ్లపల్లి మండల కేంద్రంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్ర సిఎం జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆవునూరి దయాకర్ రావు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ లో వైఎస్సార్‌సిపి ప్రభుత్వం చంద్రబాబు మీద తప్పుడు కేసులు పెట్టడాన్ని ఖండించారు. బేషరతుగా బాబును తక్షణమే విడుదల చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తంగళ్లపల్లి మండల టిడిపి అధ్యక్షులు కడారి రాంరెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వడ్లూరి రాజ ం, ప్రధాన కార్యదర్శి పయ్యావుల లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షులు గ్యాధ సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కోడం దత్తాద్రి, మండల కార్యదర్శి కందుకూరి మహేశ్, ఉపాధ్యక్షులు పంజా బాలరాజు, అధికార ప్రతినిధి మిద్దె ప్రకాశ్, నాయకులు సుదర్శన్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీల కరపత్రాల విడుదల



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో ఈనెల 17వ తేదీన మంచిర్యాల జిల్లా నృత్య కళ సమాఖ్య అధ్వర్యంలో అర్ కే సి ఓ ఏ క్లబ్ లో చొప్పదండి దుర్గ స్మారకార్థం నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సాంస్క ృతిక పోటీల కరపత్రాలను బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య, కౌన్సిలర్లు జిలకర మహేష్, కొక్కుల స్రవంతి సతీష్‌లు మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్రస్థాయి సాంస్క ృతిక పోటీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమండ్ల మధు, జిల్లా నృత్య కళా సమాఖ్య అధ్యక్షులు రాకం సంతోష్, ప్రోగ్రాం కన్వీనర్ స్టాలిన్ రాజ్, సీనియర్ డ్యాన్స్ మాస్టర్లు రిథమ్ సది, రామగిరి అర్జున్, మనోహర్, లక్ష్మణ్, రమేష్, ఎర్రవెల్లి శ్రీనివాస్, బండారి రాజు, సురేష్, ఉడత సాగర్, క్రేజీ విజయ్, తిరుపతి, బంటి, దినేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి క్షేత్రానికి తరలివెళ్లిన హనుమాన్ భజన మండలి సభ్యులు



వేములవాడ టౌన్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): శ్రావణమాసం సందర్భంగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో శ్రీ భజన భక్తి సమాచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న అఖండ హరినామ సంకీర్తన భజన కార్యక్రమంలో పాల్గొనేందుకు వేములవాడ శ్రీ మంటప హనుమాన్ భజన మండలి సభ్యులు మంగళవారం తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షులు కటకం నాగరాజు, ప్రధాన కార్యదర్శి గుండా అశోక్, కోశాధికారి ఉప్పులంత సత్యనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి చేపురి సత్తయ్య, పట్టణ ఆర్యవైశ్య సంఘం పూర్వాధ్యక్షులు కటకం జనార్ధన్, కటకము అశోక్, ముక్క రవీందర్, దెబ్బటి శ్రీనివాస్, రాములు, చేపూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## అపరభద్రాద్రి రామున్ని దర్శించుకున్న ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి

ఇల్లందకుంట మనం న్యూస్: అపరభద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ దర్శనానికి ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి వెళ్లగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులతో కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని మినీ యాదాద్రిగా మారుస్తానని, స్వామి వారి కృపతో అత్యంత సుందరంగా కనివిని ఎరుగని రీతిలో తీర్చిదిద్దడంతో పాటు పర్యాటకులు అనునిత్యం వచ్చే విధంగా ఆలయం చుట్టూ ప్రాంగణంలో మినీ రిజర్వాయర్‌ను తీర్చిదిద్ది భక్తుల తాకిడి అధికం అయ్యే విధంగా చూస్తానని అన్నారు. బస్సు సెంటర్ కోసం ప్రతిపాదనలు పంపిస్తానని, ఎవరు చేయని విధంగా మండల కేంద్రంతో పాటు పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తానని,మాటల మనిషిని కాదు చేతల మనిషిని అని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం దేవాలయం ప్రాంగణం నుండి బండమడుగు వరకు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో ప్రారంభం చేస్తామని అన్నారు. తన వెంట ఎంపీపీ పావని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సరిగొమ్ముల వెంకటేష్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, దంసాని కుమార్, సంజీవరెడ్డి, ,విక్రమ్, రాజిరెడ్డి, రత్నాకర్, రవీందర్, ఇతర ప్రజాప్రతినిధులు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకటవ డివిజన్‌లో ఆరోగ్య మహిళా కార్యక్రమం



కరీంనగర్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్)ః స్థానిక ఒకటవ డివిజన్ తీగలగుట్టపల్లిలోని బస్తీ దవాఖానా ఆయుష్మాన్ భారత్, హెల్త్ వెల్ నెస్ సెంటర్‌లో నిర్వహించిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా వైద్య అధికారి లలితా దేవి, కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం బస్తి దవాఖానాలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్‌లకు సంబంధించిన ముందస్తు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించచనున్నట్లు తెలిపారు. అలాగే మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ , కిడ్నీకి సంబంధించిన వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు మహిళలు ఈ ఆరోగ్య సేవలను వినియోగించు కోవాలని కొలగాని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు వైద్య అధికారి సుజాత, డిపిఓ రవీందర్, వైద్యులు ప్రియాంక, లావణ్య, శ్వేత, ప్రణీత, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రేషన్‌దుకాణాలను పరిశీలించిన జితేందర్‌రెడ్డి



సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 12 (మనం న్యూస్)ః ప్రజా పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకత తీసుకువచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన రేషన్ కార్డుల ఈకెవైసీ నమోదు ప్రక్రియలో భాగంగా జిల్లా పౌర సరఫరాల అధికారి ఎస్.జితేందర్ రెడ్డి జిల్లాలోని రేషన్ దుకాణాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా రేషన్ కార్డులో పేరు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఈకెవైసి సమాచారాన్ని విధిగా డీలర్ల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. కార్డుదారుల సమాచారం ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. డీలర్లు తమ పరిధిలోని కార్డుదారులందరి ఈకెవైసీ సమాచారాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని, సరుకులు తీసుకునేందుకు వచ్చిన వారికి అవగాహన కల్పించి కుటుంబ సభ్యులంతా నమోదు చేసుకొనేలా చొరవ చూపాలని జితేందర్‌రెడ్డి సూచించారు.

## టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధిగా మేనేని రోహిత్ రావు



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 12 (మనం న్యూస్)ః కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు, దివంగత మాజీ మంత్రి ఎమ్మెస్సార్ మనవడు మేనేని రోహిత్ రావును టిపిసిసి అధికార ప్రతినిధిగా నియమిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ మేరకు మంగళవారం రోహిత్‌రావుకు ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా రోహిత్‌రావు మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గం లో పార్టీని బలోపేతానికి చేస్తున్న కృషిని గుర్తించి ఈ అత్యున్నత అవకాశం ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కెసిఆర్, మోడీ చేస్తున్న అవినీతి పాలనను ఎండగడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. తనపై నమ్మకంతో అధికార ప్రతినిధిగా నియమించిన పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. నియామకానికి సహకరించిన మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థి ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

### డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్




కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబ ర్ 12 (మనం న్యూస్)ః 18 ఏళ్లు నిండిన ప్రతి విద్యార్థి తప్పకుండా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ సూ చించారు. స్థానిక వాణినికేతన్ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగ ళవారం ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ వెంకట రాంబాబు మాట్లాడుతూ యువతి యువకులకు ఓటు వేసే బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, శాతవాహన యూనివర్సిటీ ఈసీ మెంబర్ దీపిక, కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పెద్ది రమేష్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్జీ-3,ఏపిఏ ఏరియాల్లో కార్పొరేట్ టార్గెట్ కమిటీ పర్యటన

రామగిరి,సెప్టెంబర్ 12 మనం న్యూస్ : కార్పొరేట్ టార్గెట్ కమిటీ అధికారులు జిఎం సిపిపి.జక్కం రమేష్,జిఎం ఓసిపిలు డివిఎస్ సూర్యనారా యణరాజు,జిఎం సర్వే పిఎస్‌కే రవి,ఏజిఎం ఐఈ బి రవిలతో పాటు ఇతర కమిటీ సభ్యులు మంగళవారం జీఎం కార్యాలయం నందు ఆర్జి-3 జిఎం ఎన్.సుధాకరరావు,ఏపిఏ జిఎం కే.వెంకటేశ్వర్లుతో పాటు వివిధ విభాగాల అధికారులతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సాధించాల్సిన వార్షిక ప్రణాళిక,వార్షిక బొగ్గు ఉత్పత్తి,ఉపరితల గనులలో మట్టి వెలికితీత మొదలగు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆయా భూగర్భ,ఉపరితల గనులకు కావలసిన యంత్రాలు, యంత్ర సామాగ్రి,పనిముట్లు,కావలసిన సదుపాయాలు అంశాల గురించి చర్చించి పలు సలహాలు,సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలకు అనుగుణంగా అందరము కలిసినట్లు గా పనిచేసి ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ,భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించి సంస్థ పురోభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్లు పి.ఎలీషా, సీతారామం ,ఎస్ఓటు జిఎంలు డి.బైద్య,జి.రఘుపతి ,ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధాకృష్ణ, కె.నాగేశ్వరరావు, కె.రాజేందర్,ఏరియా సర్వే అధికారి జైనుల బద్దీన్,ఏరియా భద్రత అధికారి సిహెచ్.వెంకటరమణ,డిజిఎం ఐఈడికే చంద్రశేఖర్ ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆర్.శ్రీనివాస్,ఎం.నాగరాజు,సిహెచ్ పిడిజిఎం కాశీ విశ్వేశ్వరరావు లతో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు,కమిటీ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.



## అడవిశ్రీరాంపూర్ లో డ్రోన్ స్ప్రేయర్‌ను ప్రారంభించిన ఎంపిపి జక్కుల ముత్తయ్య



ముత్తారం,సెప్టెంబర్ 12 మనం న్యూస్ : ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన దాసరి రాజు అనే రైతు రైతుల కష్టాలను చూసి డ్రోన్ స్ప్రేయర్ ద్వారా రైతులకు లాభదాయకంగా ఉంటుందని కొనుగోలు చేయగా మంగళవారం డ్రోన్ స్ప్రేయర్‌ను ఎంపిపి జక్కుల ముత్తయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ఎంపిపి జక్కుల ముత్తయ్య మాట్లాడుతూ 8 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన డ్రోన్ స్ప్రేయర్ 10 నిమిషాలలో ఎకరానికి స్ప్రే చేయవచ్చు రెండు బ్యాటరీలతో ఒక ఎకరం స్ప్రే చేయవచ్చని అన్నారు. స్ప్రేయర్ ట్యాంకర్ లో 12 లీటర్ల వాటర్ పడుతుందని అదేవిధంగా ఒక ఎకరాకు రెండు ట్యాంకర్ల వాటర్‌తో ఎకరం స్ప్రే అవుతుందని అన్నారు. డ్రోన్ స్ప్రేయర్ ద్వారా రైతులకు మందులు వాటర్ ఆదా అవుతాయని అన్నారు. ఒక ఎకరం స్ప్రే చేయడానికి 400 రూపాయలు ఆవుతాయని అన్నారు. వారితోపాటు రైతులు నాంసాని సమ్మయ్య,దాసరి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## 11వ వేతన ఒప్పంద బకాయిల చెల్లింపుకు ఉత్తర్వులు జారీ

మంచిర్యాల, సెప్టెంబర్ 12 (మనం న్యూస్): సింగరేణి కార్మికులకు రావలసిన 2021 జులై 1 నుంచి 2023 ఆగస్టు 31వ తేదీ వరకు రావలసిన 11 వ వేతన ఒప్పందం బకాయిలను చెల్లించేందుకు సింగరేణి యాజమాన్యం మంగళవారం ఉత్వర్వులు జారీ చేసింది. వీటి చెల్లింపుల గురించి గత రెండు నెలలుగా రగడ జరుగుతోంది. ముఖ్యంగా జాతీయ కార్మిక సంఘాలైన ఎఐటియుసి, సిఐటియు, బిఎమ్మెస్, ఐఎన్టీయుసి, హెచ్ఎంఎస్‌లు యాజమాన్యంపై ఒకవైపు, ప్రస్తుతం సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఉన్న బిఆర్ఎస్ అనుబంధ సంఘం టి బిజికేఎస్‌పై మరోవైపు విమర్శలు చేస్తూ తీవ్ర ఒత్తిడిని పెంచాయి. ఈ వేతన ఒప్పందం జరిగిన తర్వాత కోల్ ఇండియా సర్క్యులర్ జరీ చేసి ఆగస్ట్ నెల వేతనాలతో పాటు సెప్టెంబర్ నెలలో 11 వ వేతన ఒప్పందం బకాయిలను కూడా బొగ్గు గని కార్మికులకు చెల్లించాలని కోల్ ఇండియా పరిధిలోని యాజమాన్యాలతో పాటు, సింగరేణి కంపెనీకి కూడా ఆదేశాలు జారీ చేసింది. కొద్ది రోజుల క్రితం బకాయిలను రెండు దఫాలుగా చెల్లించడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధత వ్యక్తం చేయగా సంఘాల నుంచి తీవ్ర నిరసనలు రావడంతో ఈ నెల 21న ఒకేసారి పూర్తి బకాయి డబ్బులను ప్రస్తుతం అన్ రోల్ లో ఉన్న వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయనుంది. బకాయిల మొత్తంలో పట్టుపైన సిఎంపిఎఫ్‌తో పాటు పెన్షన్ స్కీం, ఇన్‌కంటాక్స్ , మెడికల్ కార్డు రికవరీ (మొత్తం రికవరీ కాని వారికి మాత్రమే) లను రికవరీ చేసి మిగిలిన సొమ్మును బ్యాంకులో యాజమాన్యం జమచేయనుంది.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



ముత్తారం,సెప్టెంబర్ 12 మనం న్యూస్ : ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లక్కం ప్రభాకర్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా మాజీమంత్రి,మంథని శాసనసభ్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంగళవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తూటి రఫీ,తాళ్ళపల్లి విష్ణువర్ధన్‌గౌడ్,చెల్కల జితేందర్‌యాదవ్,అమ్ము వెంకటస్వామి,ఎడవేన కలమాకర్,మల్యాల బాలు,సలాకుల రాకేష్‌లు పాల్గొన్నారు.

## 50 కుర్చీలందించిన పుట్ట లింగమ్మ చారిటేబుల్ ట్రస్ట్



రామగిరి,సెప్టెంబర్ 12 మనం న్యూస్ : సెంటినరీకాలనీలోని శ్రీ రామగిరి మహిళా మండలి సమాఖ్యకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంగళవారం 50 కుర్చీలను జడ్పిటిసి మ్యాదరవేన శారధ కుమార్,రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు లు అందించారు. కార్యాలయంలో కుర్చీలు కావాలని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌ను మహిళ సభ్యులు కోరడం జరిగింది.దీంతో పుట్ట మధు సహకారంతో ఈ కుర్చీలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కోమల,ఏపిఎం గొట్టె స్వరూపరాణి,సీసీలు,మండల సమైక్య సభ్యులు పాల్గొనడం జరిగింది.

## వృత్తి విద్య కోర్సులు నేర్చుకున్న మహిళలకు పరీక్షల నిర్వహణ

రామగిరి,సెప్టెంబర్ 12 మనం న్యూస్ : 2022-23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సేవా సమితి,ఆర్జీ-3,ఏపిఏ ఆధ్వర్యంలో రచ్చపల్లి పునరావాస కేంద్రం,రత్నాపూర్,కల్వచర్ల,సెంటినరీకాలనీలో మహిళలకు నిర్వహించిన వృత్తి విద్యాకోర్సులకు సెంటినరీకాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ నందు 14 వ తారీకు గురువారం ఉదయం 10 గంటలకు పరీక్షలు నిర్వహించినున్నట్లు ఆర్జీ-3 జిఎం ఎన్.సుధాకర్‌రావు తెలిపారు. సింగరే ణి సేవా సమితి,ఖాది గ్రామోద్యోగ్ మహా విద్యాలయ వారి ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం,బ్యూటీసన్ సంబంధించిన కోర్సులు నేర్చుకున్న మహిళలకు ఈ పరీక్షలను నిర్వహించ డము జరుగుతుందని,ఇట్టి కోర్సులు నేర్చుకున్న మహిళలు తప్పకుండా పరీక్షకు హాజరు కాగలరని ఆయన తెలియజేశారు.



# గణేష్ మండపాల నిర్వాహకులతో రామగిరి పోలీసుల సమావేశం

రామగిరి,సెప్టెంబర్ 12 మనం న్యూస్ : రామగుండం కమిషనరేట్ పరిధిలో గల రామగిరి పిఎస్ నందు మంగళవారం మంథని సీఐ జి.సతీష్ ఆధ్వర్యంలో గణేష్ మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో వినాయక చవిత పర్వదినాన్ని పురస్కరించుకుని రామగిరి మండలంలో వినాయక పందిళ్లు,మండపాలు ఏర్పాటుచేసుకునే ఉత్సవ నిర్వాహకులు తప్పనిసరిగా ముందస్తు అనుమతి పొందాలని తెలిపారు. అనుమతి కోసం మీసేవ కేంద్రంలో లేదా అన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలన్నారు. సమర్పించిన దరఖాస్తులను పూర్తిగా పరిశీలించిన తరువాత అనుమతులు మంజూరుఉ చేస్తామని తెలిపారు. ఎలక్ట్రీసిటీ శాఖ నుంచి ముందుగా పొందిన అనుమతి పత్రాలలో పాటు అన్ని వివరాలు ఉన్న ఆర్జీని అందించాలని వెల్లడించారు. పండుగ రోజు నుంచి జరిగే ఈ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు,ప్రమాదాలు జరుగకుండా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తగా పాటించాలని తెలిపారు. నియమ నిబంధనలు,ముందస్తు జాగ్రత్తలు వినాయక విగ్రహ ప్రతిష్ట పందిళ్లను ఏర్పాటు చేసుకోవడానికి,ఊరే గింపునకు తప్పని సరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలి,వినాయక చవితి పందిళ్ల ఏర్పాటుకు పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామపోలీస్ అధికారిని మండపాల ఆర్గనైజింగ్ కమిటీ వారికి 24 గంటలు అందుబాటులో ఉంటారు. ఆర్గనైజింగ్ కమిటీ వారికి ఏవిధమైన సమస్య,సందేహాలు వచ్చినా ఈ గ్రామ పోలీస్ అధికారిని గానీ,పోలీస్ స్టేషన్‌లో గానీ,లేక డయల్ 100 సంప్రదించాలని పోలీసులు సూచించారు. మండపాల వద్ద శబ్దం కాలుష్యం లేకుండా ఉండే విధంగా స్పీకర్లను ఉపయో గించాలని సూచించారు. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు స్పీకర్లు బంద్,లౌడ్ స్పీకర్లను ఎట్టిపరిస్థితులలోను ఉపయోగించరాదు .విగ్రహాల ఎత్తు,బరువు,ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదే,సమయం,నిమజ్జన మార్గం,విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలి. మండపాలలో దీపారాధనల వలన అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి,విద్యుత్ వైర్లను ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో జాగ్రత్తలు వహించాలి. ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలి. భద్రత కోసం



రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండాలి.మండపాల వద్ద ఏ విధమైన అగ్ని ప్రమాదాలు జరుపకుండా ఉండేందుకు నీరు,ఇసుకను ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి పందిరి వద్ద నిర్వహకులు సిసిటివి కెమెరాలు ఏర్పాటు,ఏర్పాటు చేసుకోవాలి. మండపం పటిష్టతను దృష్టిలో ఉంచుకుని పూజ నిర్వహించే సమయంలో మండపంపై ఎక్కువ మంది జనం లేకుండా చూడాలి. ఫ్లెక్సీలు రోడ్డుపై పెట్టరాదు. విగ్రహ పందిళ్ల చుట్టుప్రక్కల వాహనాలను పార్కింగ్ చేయరాదు. పందిళ్లకు దూరంగా పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలి. వినాయక పందిళ్లుగాని,పందిళ్లు గాని,విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదు. బ్యానర్లుకానీ,ఫ్లెక్సీలు రోడ్డుపైన పెద్దరాదు. వినాయక పందిళ్ళ వలన ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బంది కలిగించరాదు. పరిసర ప్రాంతాల్లో అనుమానిత కొత్త వ్యక్తుల సమాచారం గురించి గానీ వదలి వేసిన వస్తువుల గురించి గానీ ఉత్సవ నిర్వాహకులు వెంటనే పోలీసు వారికి తెలియజేయాలి. ఆర్జీదారుడిదే బాధ్యత విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయంలో రంగులు చల్లడం,లౌడ్ స్పీకర్లు,ఉపయోగించడం,మందుగుండు సామాగ్రిని పేల్చడం చేయరాదు .ఊరేగింపు సమయంలో పోలీసుల అనుమతి లేకుండా వేషధా రణలు ఎక్కువ శబ్దం వచ్చే వాయిద్యాలు అనగా డీజే అనుమతించరావు. పందిళ్ళ వద్ద ఊరేగింపు సమాయాలలో అనుచిత ప్రదర్శనలు,అసభ్య నాట్య ప్రదర్శనలు జరగకుండా మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు లేకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలి. విగ్రహ ఊరేగింపు సమయంలో భారీ వాహనాలు పెట్టరాదు. నిమజ్జన ఊరేగింపునకు అనుమతించిన సమయం,రూటు కచ్చి తంగా పాటింవచవలేను,.ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ కు ఇబ్బంది కలుగ కుండా రద్దీని నివారించేందుకు భద్రత కోసం తగినంత మంది వాలంటీర్లను ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఆర్జీదారుడు కార్యనిర్వాహకులు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.సతీష్,రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్,పి.దివ్య పాల్గొన్నారు.

## రోడ్డును బాగు పరిచాలంటూ రజక సంఘం నేతలు కమిషనర్‌కు వినతి



సుల్తానాబాద్,సెప్టెంబర్ 12 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయం నుండి పాత జెండా వరకు గల రోడ్డును బాగు పరిచాలంటూ రజకసంఘం నేతలు కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. మంగళవారం సుల్తానాబాద్ కమిషనర్ కార్యాలయంలో వినతిప్రతం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సుల్తానాబాద్‌కు మొట్టమొదటి రహదారి ఇదని ఈ రహదారి గుండా నిత్యం వందలాది రాకపోకలు సాగిస్తారని పాఠశాలలకు వెళ్లే విద్యార్థులతో పాటు వివిధ పండుగలలో బతుకమ్మ వేడుకలలో మహిళలు ఈ దారి వెంబడి బతుకమ్మల నిమజ్జనం చేసేందుకు చెరువు వైపు ప్రయాణిస్తారని వినాయక చవితి వేడుకలలో వినాయలలో విగ్రహాలను దుర్గాదేవి విగ్రహాలను ఇదే రహదారి గుండా నిమజ్జనానికి తరలిస్తారని ఈ రోడ్డును బాగుపర చాలని రోడ్డు సరిగా లేక అనేక సందర్భాలలో ప్రమాదాలు సంభవించాయని తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలి రోడ్డు ఇరువైపులా వెడల్పు చేపట్టి సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసి బాగు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిట్టూరి శ్రీనివాస్,ఆనంద్,పోసాని శ్రీనివాస్,దేశెట్టి మహేందర్,తోటపల్లి సంతోష్,నిట్టూరి శ్రీనివాస్,చాతల శివలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## ముత్తారం మండల ఓబిసి సెల్ అధ్యక్షుడిగా అల్లం కుమారస్వామి

ముత్తారం,సెప్టెంబర్ 12 మనం న్యూస్ : ప్రియతమ నాయ కులు మాజీమంత్రి ఏఐసిసి కార్యదర్శి మంథని శాసనసభ్యు లు దుద్దిల్ల శ్రీధర్‌బాబు ముత్తారం మండలం ఓబిసి సెల్ మండల అధ్యక్షుడిగా అల్లం కుమారస్వామిని ఏక్రగీవంగా ఎన్నుకొని కుమార్ స్వామికి నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దేల రాజయ్య, ముత్తారం సర్పంచ్ తూటి రఫీ,ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దేల రాజయ్య, ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ,ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్,ఓబిసిసెల్ జిల్లా సెక్రెటరీ గోరుకంటి కిషన్ జి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్యాని శివకుమార్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్,మైనార్టీసెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషకు ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్గం సంపత్,కోల విజయ్,మూగ రవీందర్,బైరి రాజు,తోడేటి శశికుమార్,గట్టు సదయ్య, సంఘం వంశీ,మూగ సంపత్,గుడి వెనుక ప్రసాద్, జంబోజు రాఘవాచారి,దొమ్మటి రాజేందర్,జక్కుల సాయి ,గోస్కుల రాజు,గోస్కుల లడ్డు,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



సుల్తానాబాద్,సెప్టెంబర్ 12 మనం న్యూస్ : ఎస్‌జిఎఫ్ అండర్ 14,17 సుల్తానాబాద్ మండల స్థాయి క్రీడా పోటీలను స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత ప్రారంభించారు. మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని సెయింట్ మేరీస్ స్కూల్ ప్రాంగణంలో పాఠశాలల క్రీడా పోటీలను ప్రారంభించారు. సుల్తానాబాద్ ఎస్‌జి ఎఫ్ మండల కన్వీనర్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14,17 బాలికల ఎస్‌జిఎఫ్ మండల స్థాయి కబడ్డీ,వాలీబాల్,కోకో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబరిచి రాణించాలని కోరారు. క్రీడల వల్ల శరీరానికి కావలసిన వ్యాయామం,ఆరోగ్యం,దృఢంగా ఏర్పడుతాయ ని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్,మాజీ ఎంపిటిసి సుర శ్యామ్ ,సెయింట్ మేరీస్ పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి,వ్యాయామ ఉపాధ్యా యులు మహేందర్,సంధ్య, జూ హాస్య,మణామాల, సునీత, వెంకటలక్ష్మి ,సరోజ,సంపత్,సత్యం,శివ,ఇక్బాల్,ప్రవీణ్,నవీన్,విద్యార్థులు,క్రీడాకారుల ు తదితరలు పాల్గొన్నారు.

